



# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక






సంపుటి: 01 సంచిక : 267. ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ శుక్రవారం.11.07.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## బీసీ రిజర్వేషన్లకు లైన్ క్లియర్




హైదరాబాద్ అమృత తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల ఖరారుకు లైన్ క్లియర్ అయ్యింది. దానికోసం 2018నాటి పంచాయతీరాజ్ చట్టానికి సవరణలు చేస్తూ ఆర్డినెన్స్ తేవాలని రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరిగింది. పలు అంశాలపై నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా చర్చించారు. వాటి వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు మీడియాకు వివరించారు. న్యాయపరంగా ఎలాంటి చిక్కులు రాకుండా కాంగ్రెస్ పార్టీ ఆమోదించిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతామని స్పష్టం చేశారు.

ప్రతి మూడు నెలలకోసారి క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయాల అమలుపై చర్చించాలని తీర్మానించామన్నారు. రాష్ట్రంలో కొత్తగా రెండు ప్రయివేటు యూనివర్సిటీల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఏఎమ్ఐటీవై, సెయింట్ మేరీ రిహాబిలిటేషన్ విద్యాసంస్థలకు యూనివర్సిటీ హోదా కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. రెండు యూనివర్సిటీల్లో తెలంగాణ విద్యార్థులకు అడ్మిషన్లలో 50 శాతం అవకాశం కల్పించాలనే నిబంధన విధించామన్నారు. సంగారెడ్డి జిల్లాలో కొత్తగా ఏర్పడిన జిన్నారం, ఇంద్రేశం మున్సిపాల్టీల పరిధిలో చేర్చే 18 గ్రామ పంచాయతీలను డీ లిస్టింగ్ చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. రాష్ట్రంలో గోశాలల ఏర్పాటు, నిర్వహణపై నూతన విధానాల రూపకల్పనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనికోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ముగ్గురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు.

వచ్చే క్యాబినేట్ సమావేశం లోపు కమిటీ తమ నివేదికను అందించాలని గడువు విధించారు. రాష్ట్రంలో 306 గోశాలలున్నాయనీ, హైదరాబాద్‌లోని ఎన్కేపల్లిలో వెటర్నరీ యూనివర్సిటీ, వేములవాడ, యాదగిరిగుట్టలో అత్యాధునికంగా గోశాలలు నిర్మించాలని నిర్ణయించామని తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. 2026 మార్చి వరకు కొత్తగా లక్ష ఉద్యోగాల భర్తీకి ఆమోదం తెలిపింది. ”కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర వ్యవధిలో 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. వీటితో పాటు మరో 17,084 ఉద్యోగాల నియామక ప్రక్రియ వివిధ దశల్లో ఉంది. 22,033 ఉద్యోగాలకు త్వరలోనోటిఫికేషన్లు ఇవ్వాలని నిర్ణయించాం. వివిధ విభాగాల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్,

కాంట్రాక్టు ఉద్యోగుల పనితీరును సమీక్షించేందుకు వీలుగా వారి పూర్తి వివరాలు సేకరించాలని ఆర్థికశాఖను ఆదేశించాం” అని మంత్రులు వివరించారు. మత్స్య అభివృద్ధి శాఖకు రూ.121 కోట్ల కేటాయింపునకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ఏడాది రాష్ట్రంలోని చెరువులు, కుంటలు, ఇతర జలాశయాల్లో 82 కోట్ల చేప పిల్లలను వదలాలని మంత్రివర్గంలో నిర్ణయించినట్టు వారు తెలిపారు. ఈనెల 25న మళ్లీ క్యాబినెట్ సమావేశం జరుగుతుంది.

చారిత్రాత్మక నిర్ణయం : మహేశ్‌కుమార్ గౌడ్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లకు స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగు పెట్టడం విప్లవాత్మక నిర్ణయమని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిర్ణయంపై వివిధ బీసీ సంఘాలు హర్షం ప్రకటించాయి.

## ప్రభాకర్‌రావుకు ఇచ్చిన వెసులుబాటును రద్దు చేయాలి

హైదరాబాద్ అమృత్ తెలంగాణ: ఫోన్‌ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడైన ఎస్ఐబీ మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావుకు ఇచ్చిన వెసులుబాటును రద్దు చేయాలని కోరుతూ ఈ కేసు దర్యాప్తు జరుపుతున్న సిట్ అధికారులు సుప్రీంకోర్టుకు వెళ్లారు. అమెరికా నుంచి తిరిగి వస్తున్న సమయంలో ప్రభాకర్‌రావును ఈ కేసులో అరెస్ట్ చేయరాదంటూ సుప్రీంకోర్టు ప్రభాకర్‌రావు వేసిన పిటిషన్‌పై స్పందిస్తూ ఆదేశాలిచ్చిన విషయం తెలిసిందే. అయితే ప్రభాకర్‌రావు సిట్ విచారణకు హాజరై పూర్తిగా సహకరించాలని ఆ సమయంలో కోర్టు స్పష్టం చేసింది. ఇప్పటి వరకు ఐదు దఫాలుగా ప్రభాకర్‌రావును



విచారించినప్పటికీ.. ఆయన ఏ మాత్రమూ సహకరించటంలేదనీ, అవసరమైన సమాచారాన్ని ఇవ్వటంలేదని సిట్ అధికారులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆయనకిచ్చిన వెసులుబాటును రద్దు చేయాలనీ, తద్వారా ఈ కేసులో తాము ప్రభాకర్‌రావును విచారించి ముందడుగు వేయగలమని సిట్ అధికారులు భావిస్తున్నారు.

## గోదావరికి వరద ఉధృతి...

అమృత్ తెలంగాణ: మహాదేవపూర్/ఏటూర్‌నాగారం/ములుగు జయశంకర్–భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి పెరుగుతోంది. 10.520 మీటర్ల ఎత్తులో నీరు ప్రవహిస్తోంది. దాంతో పుష్కర ఘాట్ వద్ద ప్రమాద స్థాయికి నీరు చేరుకుంది. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ వద్ద వరద ఉధృతి 6,36,130 ఇన్‌ఫ్లో కాగా, 85 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల చేస్తున్నట్టు ఇంజినీర్లు తెలిపారు. కాళేశ్వరం వద్ద 10.690 అడుగులు చేరుకున్నట్టు సీడబ్ల్యూసీ అధికారులు తెలిపారు. మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఎగువన గేట్లు ఎత్తివేయడంతో కాళేశ్వరం వద్ద అంతకంతకు నీరు చేరుకుంటోంది. ఈ క్రమంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉడాలని పోలీసులు, రెవెన్యూ అధికారులు, నీటిపారుదల అధికారులు హెచ్చరించారు.

ములుగు జిల్లా ఏటూర్‌నాగారం మండలంలోని రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద గురువారం సాయంత్రం నాటికి నీటి మట్టం 13 మీటర్లకు చేరింది. అయితే వరద క్రమంగా పెరిగే అవకాశాలు ఉన్నదని కేంద్ర జల వనరుల అధికారులు అంచనా వేస్తున్నారు. వరద ప్రవాహాన్ని గంటగంటకు పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారాన్ని చేరవేస్తున్నారు. మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు ఉన్నందున వరద



గోదావరిలో కలిసే ప్రమాదం ఉందని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. పుష్కర్ ఘాట్ వద్ద వరద ప్రవాహం 14.82 మీటర్లకు చేరితే అధికారులు మొదటి హెచ్చరిక జారీ చేస్తారు. 15.82 మీటర్లకు చేరితే రెండవ ప్రమాద హెచ్చరికను, 17.32 మీటర్లకు చేరితే మూడో ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేస్తారు. ఇటీవల జిల్లా కలెక్టర్ దివాకర, రెవెన్యూ ఇరిగేషన్ అధికారులతో కలిసి గోదావరి పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు.

అధికారులు అప్రమత్తం గా ఉండాలని ఆదేశించారు. అలాగే కన్నాయిగూడెం మండలం గుట్టలగంగారం గ్రామంలోని సమ్మక్క సారక్క (చొక్కా రావు ఎత్తిపోతల పథకం) బ్యారేజ్ దేవాదుల పంప్ హౌస్ వద్ద నీటి నిల్వ భారీగా చేరుకుని జలకళ సంతరించుకుంది. కొన్ని రోజులుగా మోటార్ల ద్వారా భీమ్ ఘణపూర్ రిజర్వాయర్‌లోకి 1078 క్యూసెక్కుల నీరు పంపింగ్ జరుగుతుందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. గోదావరిలో నీటి ప్రవాహం క్రమంగా పెరుగుతుండటంతో దేవాదుల ఇన్టేక్ వెల్ వద్ద ఎత్తిపోతలను ఎగువ ప్రాంతాల్లోకి నీటి సరఫరా జరుగుతుందని అధికారులు అన్నారు. దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు వద్ద 83.00 మీటర్ల నీటి మట్టానికి 80.30 మీటర్లు ఉంది. 6.94 టీఎంసీల నీటి నిల్వకు 4.429 టీఎంసీలు ఉంది. తుపాకులగూడెం వద్ద సమ్మక్క సాగర్ బ్యారేజీలో 83 మీ. నీటి మట్టానికి 80.30మీ. ఉండగా 6.94 టీఎంసీలకు గాను 4.429 టీఎంసీలు ఉందని ఇరిగేషన్ డీఈ శరత్ బాబు, ఏఈఈ సాయిరాం తెలిపారు. సమ్మక్క సాగర్ బ్యారేజీ వద్ద మొత్తం 59 గేట్లకు 59 ఎత్తి 5,10,047 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

## హెచ్‌సీయూ భూములొద్దు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కంచగచ్చిబౌలి భూముల విషయంలో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. రాజకీయంగా, న్యాయపరంగా ఈ విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు రావడంతో దీనిపై వెనకడుగు వేయడమే మంచిదనే అభిప్రాయాన్ని రాష్ట్ర మంత్రివర్గం గతంలోనే వ్యక్తం చేసింది. కాంగ్రెస్ అధిష్టానం కూడా ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వానికి దిశానిర్దేశం చేయడంతో, భవిష్యత్‌లో హెచ్‌సీయూ భూముల విషయంలో ఆచితూచి వ్యవహరించాలని నిర్ణయించారు. సుప్రీంకోర్టు కూడా ఈ విషయంలో ప్రభుత్వాన్ని తప్పుపట్టిన విషయం తెలిసిందే. సుప్రీం పర్యవేక్షణలోనే ప్రత్యేక నిపుణుల కమిటీని కూడా నియమించారు. ఈ కమిటీ విచారణ పూర్తి అయినా, ఇంకా న్యాయస్థానానికి నివేదిక ఇవ్వలేదు. ఈ దశలో కంచ గచ్చిబౌలి భూముల్ని డీమ్డ్ ఫారెస్ట్‌గా ప్రకటించాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ఈ మేరకు సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది.

ఇదీ వివాదం

కంచ గచ్చిబౌలి సర్వేనెంబర్ 25లోని 400 ఎకరాల భూముల్ని రాష్ట్ర ప్రభుత్వం గతేడాది జూన్‌లో జీవో నెంబర్ 54 ద్వారా తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ)కి అప్పగించింది. ఆ సంస్థ ఓ మధ్యవర్తి కంపెనీ ద్వారా భూములను తనఖా పెట్టి బాండ్ల ద్వారా రూ.10 వేల కోట్ల మొత్తాన్ని సేకరించింది. సంబంధిత స్థలంలో ఐటీ, ఇతర పరిశ్రమల కోసం భూమిని అమ్మడం లేదా కేటాయింపులు చేయాలని టీజీఐఐసీ నిర్ణయించింది. దానికోసం భూమిని చదును చేసేందుకు అక్కడున్న చెట్లను తొలగించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అటవీ, వాల్టా చట్టాలను ఉల్లంఘించిందనీ, ఆ భూములు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)కి చెందినవనే వివాదం చెలరేగింది. దీనితో ఈ భూములపై తెలంగాణ హైకోర్టు, సుప్రీకోర్టుల్లో కేసులు పడ్డాయి. సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా ఆక్షేపించింది. ఈ అంశంపై ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ కంచగచ్చిబౌలి ప్రాంతంలో పర్యటించి విచారణ జరిపింది.

కమిటీ ఏర్పాటు

పర్యావరణం, అటవీభూముల గుర్తింపున కు సంబంధించి గతంలో సుప్రీంకోర్టు




ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. రాష్ట్ర అటవీ సంరక్షణ ప్రధానాధికారి (సీసీసీఎఫ్) డాక్టర్ సువర్ణ చైర్ పర్సన్‌గా ఆరుగురు సభ్యులను కమిటీలో నియమించారు. వైల్డ్ లైఫ్ నిపుణులు, రిటైర్డ్ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శంకరన్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ(ఎస్ఆర్ఎస్ఏ) చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) ప్రతినిధి, డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మాధవరావు, ఖమ్మం జిల్లా అటవీ అధికారి, రాజన్న జిల్లా అటవీ సర్కిల్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అధికారుల్ని కమిటీలో నియమించారు.


డీమ్డ్ ఫారెస్ట్ అంటే

‘డీమ్డ్ ఫారెస్ట్’ అంటే అటవీ ప్రాంతంగా కనిపించే భౌతిక ప్రాంతాలు. కానీ అవి అధికారికంగా అటవీ భూముల రికార్డుల్లో నమోదై ఉండవు. 1996లో టి.ఎన్.గొదవర్మన్ తిరుముల్పాడ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం చట్టపరమైన హౌదా ఆధారంగా కాకుండా, పర్యావరణ పరంగా అడవులను పోలి ఉండే భూములను

డీమ్డ్ ఫారెస్ట్ అంటారు. ఇందు కోసం దేశంలోని అన్ని రాష్ట్రాల్లో నిపుణుల కమిటీలను ఏర్పాటు చేసి, వాటిని గుర్తించి, సంరక్షించాలని సుప్రీం ఆదేశించింది. చెట్ల సాంద్రత, వృక్ష, జంతు జాతులు, అరుదైన జీవవైవిధ్యం తదితర అంశాల ఆధారంగా వాటిని డీమ్డ్ ఫారెస్ట్‌లుగా ప్రకటించాలని సూచించింది.

## ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదు

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. పలు ఐటీ కంపెనీలు కూడా ఏఐను వినియోగిస్తున్నాయి. ఫలితంగా తమ ఉద్యోగాలు కోల్పోతామేమోనన్న ఆందోళన, అభద్రత ఉద్యోగుల్లో తీవ్రంగా పెరిగిపోయింది. చాలా కంపెనీలు తమ ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటించి.. వారి స్థానాల్లో ఏఐతో భర్తీ చేస్తున్నాయి. ఉద్యోగుల్లో ఈ ఆందోళనల వేళ మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకులు బిల్‌గేట్స్ ఐటీ ఉద్యోగులకు ఊరట కలిగించేలా కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే వందేండ్లైనా ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదన్నారు. కోడింగ్ పైనా ఏఐ ప్రభావం ఉండదని ఆయన చెప్పారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కత్రిమ మేధ(ఏఐ) అనేది ప్రోగ్రామింగ్ రంగంలో మనిషికి ప్రత్యామ్నాయం కాలేదని ఆయన చెప్పారు. కేవలం ఒక




సహాయకారిగా మాత్రమే పనిచేస్తుందని అన్నారు. ”ప్రోగ్రామింగ్‌లో క్లిష్టమైన సమస్యగా భావించేదాన్ని క్రియేటీవ్‌గా పరిష్కరించాల్సి ఉంటుంది.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు

కొత్తగూడెం :అమృత్ తెలంగాణ: ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకిచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఒక్క హామీని నెరవేర్చలేదని, భద్రాచలం పరిసరాల్లోని 5 గ్రామాలను తెలంగాణలో కలపాలని తెలంగాణ జాగృతి వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన జాగృతి సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల్లో మహిళలకు, వికలాంగులకు, యువతకు, విద్యార్థులకు, వృద్ధులకు బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పథకాల కంటే ఎక్కువే ఇస్తామని అబద్ధపు, మోసపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీలను అమలు చేయకుండా పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500, వికలాంగులకు రూ.8 వేల పెన్షన్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు.

సెక్రటేరియట్ వాస్తు బాగలేదని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులతో, అధికారులతో సమావేశాలు పెడుతున్న సీఎం గారూ.. మహిళలకు



ఇచ్చిన హామీలపై పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే చర్చ పెడదామా.. అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని, లేకుంటే ప్రజలే ఈ ప్రభుత్వ భరతం పడతారని తెలిపారు. సింగరేణి బొగ్గు గనుల ప్రయివేటీకరణ సహించేది లేదన్నారు. సింగరేణిలో కార్మికుల సంక్షేమం, హక్కులు గాలికి వదిలేశారని ఆరోపించారు. భద్రాచలం పరిసర ప్రాంతాల్లో ఐటీసీ కర్మాగారం వల్ల కాలుష్యం పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఉమ్మడి జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నారని, ప్రజల సమస్యలపై స్పందించి పరిష్కరించే చర్యలు చేపట్టాలన్నారు.

భద్రాచలం ఈఓ రమాదేవిపై జరిగిన దాడిని ఖండించారు. రాముల వారి 1000 ఎకరాల భూములు ఆంధ్రాలో కలిశాయని, వాటిని పరిరక్షించాలన్నారు. భద్రాచలంలోని ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ప్రధాని మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి లేఖలు రాస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం, అస్థిత్వం కోసం కాంగ్రెస్ పాలనలో మళ్లీ ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఏర్పడిందని, అందుకే జాగృతిని బలోపేతం చేస్తున్నట్టు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర మహిళా అధ్యక్షులు మాధవి, జిల్లా అధ్యక్షులు పవన్, గోపు సదానందం, ఎండీ హుస్సేన్, నవతన్, టీబీజీకేఎస్ నాయకులు కాపు కృష్ణ, సింధు తపస్విని తదితరులు పాల్గొన్నారు.

# TUFIDC పనుల పురోగతిపై సమీక్షా సమావేశం






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (TUFIDC) పనుల పురోగతిపై గురువారం అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా తన ఛాంబర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలోని పట్టణాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కీలకమని, నిధుల వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. సమావేశంలో రెండు ప్యాకేజీలకు సంబంధించి మొదటి ప్యాకేజీకి రూ.5.40 కోట్లు, రెండవ ప్యాకేజీకి రూ.5.10 కోట్లు నిధులతో BT రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ , విద్యుత్ , తదితర పనులకు సంబంధించి. ఈ పనులను వచ్చే ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో EE పీర్ రాజు, నరసింహ రెడ్డి, DE లు, EE లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రోడ్లపై ప్రమాదాల కారణమయ్యే పశువుల యజమానులకు హెచ్చరిక.

**ఇష్టారీతిగా పశువులను రోడ్లపై వదిలేస్తున్న యజమానుల పై పలు కేసులు నమోదు.**
**ప్రమాదాలకు మరియు ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న పశువులు.**
**పట్టణంలోని వన్ టౌన్, టూ టౌన్, మావల పరిధిలో దాదాపు 50 పశువులు స్వాధీనం, గోశాలకు తరలింపు.**
**నిర్లక్ష్యంగా వ్యవహరించిన పశువుల యజమానుల పై చట్టపరమైన చర్యలు తప్పవు.**
**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.**





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ పట్టణంలో మరియు ప్రధాన రహదారులపై ప్రమాదాలకు మరియు ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న పశువులను స్వాధీనం చేసుకొని గోశాలకు తరలిస్తున్నట్లు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఇష్టారీతిగా పశువులను రోడ్లపై వదిలేస్తున్న యజమానులపై కేసులను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ యజమానుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ప్రమాదాలకు గురై ప్రాణాలను వదిలే ఆస్కారం ఉన్నందున, యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరించడానికి లేదని హెచ్చరించారు. ఇప్పటివరకు ఆదిలాబాద్ వన్ టౌన్ టూ టౌన్ మరియు మావల పరిధిలోని దాదాపు 50 పశువులను స్వాధీనం చేసుకొని వాటిలోని పశువులను గోశాలకు తరలించినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రమాదాలకు కారణమవుతున్న పశువుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోకుండా వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు. పశువులను నిర్లక్ష్యంగా వదిలిపెట్టడం వల్ల నడిచే పాదచారులకు సైతం ప్రమాదాలకు గురిచేస్తున్నాయి. ప్రమాదాల అరికట్టనకు ట్రాఫిక్ నియంత్రణకై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈరోజు పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది. ఇది నిరంతరం కొనసాగుతుందని, నిర్లక్ష్యంగా పశువులను వదిలేసిన యజమానులపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





అమృత్ తెలంగాణ బాసర న్యూస్ బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ బాసర ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలతో కలెక్టర్‌ను సత్కరించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఆలయంలో ఎప్పటికప్పుడు పారిశుధ్యాన్ని నిర్వహిస్తూ చెత్త బుట్టలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు శుద్ధమైన తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలు కల్పించాలన్నారు. క్యూలైన్లు, ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్, రద్దీ నియంత్రణపై అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రత పెంచడం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర వైద్య బృందాలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు బస సదుపాయాలు కల్పించాలని సూచించారు. గోదావరి స్నానఘట్టాలను పరిశీలించిన కలెక్టర్, అక్కడ భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఇంజినీరింగ్, పోలీసు అధికారులకు సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో ఎవ్వరూ వెళ్ళకుండా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. భక్తులు బట్టలు మార్చుకునేందుకు తగిన గదులను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థాన వసతిగృహాన్ని కలెక్టర్ పరిశీలించి, మరమ్మత్తుల నిర్మాణ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, ఇన్‌చార్జి డిఆర్‌డిఓ శ్రీనివాస్, తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపీడీవో అశోక్, పోలీసులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మన తెలంగాణ రాష్ట దేవాదాయశాఖ మంత్రి గౌరవనీయురాలు శ్రీమతి కొండా సురేఖ గారిని కలిసిన ముధోల్ మాజీ శాసనసభ్యులు శ్రీ జి. విఠల్ రెడ్డి గారు

నిర్మల్ జిల్లాలోని ముధోల్ నియోజకవర్గంలో చాలా దేవాలయాలు కొన్ని మంజూరు దశలో ఇంకా కొన్ని టెండర్ అప్రూవల్ దశలో ఉన్నాయి దయచేసి అన్నింటిని క్లియర్ చేయాలని అదే విధంగా అక్కడ ఈఓ గారు లేక పనులలో జాప్యం జరుగుతున్నది తొందరగా ఈఓ గారిని నియమిస్తే పనులు వేగవంతం అవుతాయని కోరనైనది అదేవిధంగా ఈనెల 12వ తేదీన మీరు బాసరకు వస్తున్నారు. దయచేసి అక్కడ బాసర దేవాలయానికి పెండింగ్లో ఉన్న 42 కోట్ల మాస్టర్ ప్లాన్ పై నిర్ణయం తీసుకోవాలని కోరడం జరిగింది.



# బ్యాగ్ పుస్తకాల పంపిణి



పిల్లలకు పంపిణీ చేస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ప్రస్తుతం ఉన్న కాలం లో నేటి సమాజం లో అన్ని దానాలలో కెల్లా గొప్ప దానం అంటే అది కేవలం విద్య దానం మాత్రమే అని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ అన్నారు గురువారం కొత్తూరు గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో బ్యాంకు అఫ్ మహారాష్ట్ర అధికారి కాడే స్వామి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్లు పుస్తకాలు పెన్నులు అందజేశారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అతిథులు మాట్లాడుతూ జీవిస్తున్న సమాజానికీ తన వంతుగా ఏదయినా మంచి చెయ్యాలనే కోరిక తపన ఉన్న వారు కాడే స్వామి అని తన సంపాదనలో కొంత భాగం ప్రత్యేకంగా సామజిక కార్యక్రమలకు ముఖ్యం గా పేద విద్యార్థులకు వివిధ రూపాలలో సహాయ సహకారాలుఅందించడం తన గొప్పదనానికి నిదర్శనంఅని తెలిపారు ఇవే కాకుండా గత కొన్ని సంవత్సరాల నుండి సామజిక సేవ కార్యక్రమలు చేస్తూ ముందుకు వెళ్తున్న కాడే స్వామి ని పలువురు అభినందించారు ఈ కార్యక్రమం లోమాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్, జిల్లా నాయకులు ముల్కల రాజేశ్వర్, పాశం రాఘవేంద్ర,సింగరి అశోక్, నేతుల గంగన్న మాజీ ఎంపీటీసీ చంటి దేవన్న , ప్రతాప్, రవి ప్రధానోపాధ్యాయులు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కకు ఘన స్వాగతం పలికిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



సుగుణక్కకు స్వాగతం పలుకుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ఆదిలాబాద్: టీపీసీసీ ఉపాధ్యక్షురాలిగా నియమితులై మొదటిసారి గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన ఆత్రం సుగుణక్కకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.మావల బైపాస్ రహదారి వద్ద కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు మొక్కను అందించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో అధిష్టానం పెద్దలు టిపిసిసి ఉపాధ్యక్షురాలుగా, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జి బాధ్యతలను అప్పగించిందని ఈ పదవులను బాధ్యతతో నిర్వర్తిస్తానని తెలిపారు.ఈనెల 11న రాజ్యసభ సభ్యులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనిల్ కుమార్ యాదవ్,నల్గొండ పార్లమెంట్ సభ్యులు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కుందూరు రఘువీర్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వస్తున్నారని, వారి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. మధ్యాహ్నం రెండు గంటలకు రత్న గార్డెన్ లో జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యకర్తలు,నాయకుల సమన్వయానికి, పార్టీ బలోపేతానికి ఇది ఓ కీలక సందర్భం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ అహ్మద్ ఖాన్, సీనియర్ నాయకులు నలిమెల నవీన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ సామ రూపేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ రేండ్ల రాజన్న అంబడి అజయ్ సునీల్ జాదవ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలు, భూములను కాపాడాలి - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మావల మండలం, భట్టిసావర్గం గ్రామంలో సర్వే నెంబర్ 72/8 ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం అగ్రాజా టౌన్ షిప్ రాజీవ్ స్వగృహ భూ సేకరణ కు సంబంధించిన స్థలాన్ని సందర్శించి, క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన చేసి ఆర్డిఓ వినోద్ కుమార్ , అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ సర్వే ఏడి రాజీవ్ గృహ జనరల్ మేనేజర్ ఇతర సిబ్బంది కి తగు సూచనలు చేశారు ప్రభుత్వ భూములను కాపాడాలని ఆయా భూముల పై ఎలాంటి అక్రమ ఆక్రమణలూ జరుగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ఫ్లాగ్ షిప్, ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్

భువనగిరి :అమృత్ తెలంగాణ: ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్లాగ్ షిప్ కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చొరవ చూపాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో “చేయూత పింఛన్ లపై” అవగాహన కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు , మున్సిపల్ కమిషనర్లు, గ్రామ పంచాయతీ సెక్రటరీలు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, సెక్షన్ ఆఫీసర్ల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పాల్గొని తగు సూచనలు చేశారు.

# నిర్మల్ జిల్లా పెంబి లో గాంజా గస్తీ

**పులకరించిన ప్రతి ఆదివాసీ హృదయం - అడుగడుగున జన నీరాజనం..!**

**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్‌కు గుమ్మన యంగ్లాపూర్ కోలం గూడ ఆదివాసుల ఘన స్వాగతం**

**గాంజా గస్తీ నిర్మూలన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల ఐపిఎస్**








అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మాదక ద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా, నేడు నిర్మల్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పెంబి మండలం గుమ్మన యంగ్లాపూర్ కోలం గూడ గ్రామంలో నిర్మల్ పోలీసులు గాంజా గస్తీ నిర్వహించారు. ఆ గ్రామానికి సాధారణ కాలంలోనే ఎండ్ల బండ్ల పై రాకపోకలు కొనసాగుతాయి.అటువంటిది వర్షాకాలం వస్తే వాగు పొంగి రాకపోకలు పూర్తిగా నిలిచి పోయి ఊరికి, బయట ప్రపంచానికి సంబంధాలు తెగిపోతాయి. అట్లాంటి గ్రామానికి ఈరోజు జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల ఐపిఎస్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్ తో కలిసి దట్టమైన అడవిలో వాగు దాటి గుమ్మన యంగ్లాపూర్ కోలం గూడ గ్రామం చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా: జి. జానకి షర్మిల, ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లా ఎస్పీకి గుమ్మన యంగ్లాపూర్ కోలం గూడ ఆదివాసులు అత్యంత హర్షాతిరేకాలతో ఘన స్వాగతం పలికారు. ఎడ్లబండ్ల నడుమ,డప్పు చప్పుళ్ళతో, మంగళ హారతులతో, గుస్సాడి నృత్యాల నడుమ ఎస్పీ గారిని ఆహ్వానించారు.గుమ్మన యంగ్లాపూర్ కోలం గూడ గ్రామంలో ఆదివాసీల నుంచి ఘన స్వాగతం అందుకున్న అనంతరం జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్ తో కలిసి గ్రామస్థులతో ప్రత్యక్షంగా ముఖాముఖి సంభాషణ నిర్వహించారు.గ్రామ ప్రజల జీవన పరిస్థితులపై ఆరా తీశారు.దగ్గరుండి వారి సమస్యలను అడిగి ఎంతో ఓర్పుగా తెలుసుకున్నారు అనంతరం, గ్రామంలో గంజాయి సాగుపై ప్రత్యేక దృష్టి సారించి స్థానికులతో చర్చించారు. మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ, “గంజాయి సాగు చట్టరీత్యా నేరం. ఇది చేయడం వల్ల తీవ్ర శిక్షలు పడతాయి. ఎవ్వరూ గంజాయిని సాగు చేయకూడదు అని హెచ్చరించారు. ముఖ్యంగా”యువత గంజాయి బారిన పడకుండా ఉండాలి. కల్తీ కళ్ళు సేవించకూడదు.వీటి వల్ల జీవితాలను నాశనం చేసుకోకండి” అని హితవు పలికారు.గ్రామస్తులు గుల్ఫారం కల్లు, తెల్ల కల్లు గురించి ఫిర్యాదు చేశారు.దీంతో గ్రామస్తులందరితో గంజాయి సాగు చెయ్యం, కల్తీ కల్లు సేవించము అని ప్రమాణం చేయించారు.దాదాపు 200 మంది గ్రామస్థులు, ముఖ్యంగా యువత ఈ సమావేశంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని పాఠశాలను సందర్శించి పిల్లలతో కాసేపు ముచ్చటించారు, పిల్లలకు బిస్కెట్లు మరియు మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది. మీ పరిసర ప్రాంతాల్లో గాంజా లేదా ఇతర నిషేధిత మాదక ద్రవ్యాల నిల్వ, విక్రయం జరుగుతున్న సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 100 లేదా 8712659599 నంబర్ కు కాల్ చేయండి. మీ వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు.

ఈరోజు జరిగిన గాంజా గస్తీ కార్యక్రమం గురించి గుమ్మన యంగ్లాపూర్ కోలం గూడ గ్రామస్థుని మాటల్లో....

నమస్కారం మేడం

పెంబి మండలంలోని గుమ్మన యంగ్లాపూర్ కోలం గూడలో ఈరోజు జరిగినటువంటి గంజాయి మత్తు పానీయాల గూర్చి అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా గుడాలవాసులు అనుకుంటున్న మాటలు... ఇంత భారీ వర్షంలో ఇంత పెద్ద ఆఫీసర్లు రోడ్డు సౌకర్యం లేని గ్రామాలను సందర్శించడానికి ఇంతవరకు ఎవరు రాని ప్రదేశాలకు గౌరవనీయులు నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల గారు రావడం మరియు తమ ఒళ్ళో వృద్ధులను కూర్చుండబెట్టుకొని చక్కటి మాటలు చెప్పి మీకు నేను ఉన్నాను అని ధైర్యం చెప్పిన మేడం గారికి వందనాలు అని గ్రామస్తులు మరియు యువకులు తెలిపారు.

విలేజ్ పోలీసింగ్ కార్యక్రమాల్లో జిల్లా ఎస్పీ...

వాలిబాల్ నెట్ ల పంపిణీ:

యువత గంజా వైపు ఆకర్షితమవకుండా క్రీడలవైపు మళ్లించేందుకు, వాలీబాల్ లను మరియు వాలీబాల్ నెట్ లను ఎస్పీ గారు పంపిణీ చేశారు.

100 మంది పైగా పేద ప్రజలకు రేషన్ సరఫరా :

అవసరమైన కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంలో భాగంగా 100 మందికి పైగా నిరుపేద ఆదివాసులకు జిల్లా ఎస్పీ రేషన్ సరఫరా చేయడం జరిగింది.

వర్షాకాలంలో రైతుల భద్రత కొరకు – ప్లాస్టిక్ కవర్ల పంపిణీ:

వర్షాకాలం నేపథ్యంలో పొలాల్లో కష్టపడే రైతులు తడవకుండా ఉండేందుకు వారి రక్షణ కొరకు ప్లాస్టిక్ కవర్లు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల ఐపిఎస్ తో పాటు నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్, ఖానాపూర్ సిఐ అజయ్ కుమార్, ఎసిబి ఇన్స్పెక్టర్ సమ్మయ్య,ఆర్ ఐ రమేష్, పెంబి ఎస్ఐ హనుమండ్లు, ఆర్.ఎస్.ఐ లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి వేడుకల్లో నిర్మల్ జిల్లాకు గుర్తింపు - రాష్ట్రవ్యాప్తంగా మహిళా సాధికారికానికి ఆదర్శంగా నిలిచిన నిర్మల్




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ఇందిరా మహిళా శక్తి సంబరాలు బుధవారం హైదరాబాద్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళల సాధికారికంలో నిర్మల్ జిల్లా రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలుస్తోందని, బ్యాంకు లింకేజీ, రుణాల వితరణ, వసూలు వంటి అంశాల్లో నిర్మల్ జిల్లా అగ్రగామిగా ఉందని అన్నారు. రాష్ట్రంలోని ఇతర జిల్లా మహిళా సంఘాలు నిర్మల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాల్ని నిర్మల్ జిల్లా మహిళలు సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, నిర్మల్ మహిళా సంఘాలు అన్ని రకాల రుణాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి చెందుతున్నాయి. బ్యాంకు లింకేజీ, రుణాల వితరణ, వసూలు లలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందుతున్నాయి. ఇప్పటికే ఎన్నో అవార్డులు కూడా సాధించాయని పేర్కొన్నారు ఈ వేడుకలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగామణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు, మహిళా సంఘాల బృందాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే యూనివర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్లు : జిల్లా కలెక్టర్.





అమృత్ తెలంగాణ బాసర న్యూస్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం బాసర ఆర్జీయుకేటి (రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్)ని సందర్శించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఛాంబర్‌లో అధికారులు, బోధన సిబ్బందితో సమావేశమై, విద్యార్థులకు అందిస్తున్న బోధన, వసతులపై సమీక్ష నిర్వహించారు. ప్రవేశాల ప్రక్రియ, అభివృద్ధి పనుల పురోగతిపై అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రవేశాల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. బోధనేతర సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్, బాసర ఐఐఐటి దేశానికే గర్వకారమని, విద్యార్థులే యూనివర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్లు అని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బోధన, భోదనేతర అంశాల్లో సమీక్షలు నిర్వహిస్తూ, సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వర్క్‌షాపుల స్థితి, అకడమిక్ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, నైపుణ్యాభివృద్ధి ప్రధానంగా ఉండేలా విద్యా బోధన సాగాలన్నారు. గేట్, సివిల్స్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు డిజిటల్ లైబ్రరీ సహాయంతో కోచింగ్ అందిస్తున్నట్టు చెప్పారు. ఆగస్టు లో భోజనశాలకు కొత్త గుత్తేదారు నియమిస్తామని, భోజనశాల విస్తరణతో పాటు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాలు, తరగతి గదులు, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం యూనివర్సిటీ ప్రాంగణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న వసతులను పరిశీలించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో రూ. 3.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న ‘ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్’ పనులనుపరిశీలించి, విద్యార్థుల అభిరుచికి అనుగుణంగామంచి తినుబండారాలు అందించాలని సూచిం చారు ఈకార్యక్రమంలోఉపకులపతిగోవర్ధన్, ఓఎస్ డి మురళి దర్శన్, ఇన్‌చార్జిడీఆర్‌డీఓ శ్రీనివాస్, ఆర్డీఓ కోమల్ రెడ్డి,తహసిల్దార్ పవన్‌చంద్ర,ఎంపిడిఓ,విద్యార్థులు, పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ కిషోర్ బాబు




ర్సాపూర్ జి తాసిల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జీ జూలై 10 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ కిషోర్ కుమార్, ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది రికార్డులను పరిశీలించి న అనంతరం మాట్లాడుతూ భూభారతి రేషన్ కార్డుల అప్లికేషన్లను త్వరగా పూర్తి చేసినందుకు తాసిల్దార్ ను అభినందించారు మిగిలిన రేషన్ కార్డులను త్వరితగతిన అందరికీ అందజేయాలని తాసిల్దార్ శ్రీకాంత్ను ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నయాబ్, సిబ్బంది ఉన్నారు



రికార్డుల గదిని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి గురువారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సీజనల్ వ్యాధుల నివారణ, వనమహోత్సవం తదితర అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆలస్యం జరగకూడదని, మండలాల వారీగా మార్కింగ్, గ్రౌండింగ్ పూర్తిచేయాలని ఆదేశించారు. అర్హులైన వారు నిర్మాణం చేయని పక్షంలో ధృవీకరణ తీసుకుని వారి పేర్లు తొలగించాలన్నారు. అవసరమైన వారికి మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. వర్షాకాలంలో వ్యాధుల నియంత్రణకు ఫాగింగ్, బ్లీచింగ్, కాలువల శుభ్రత పనులు నిరంతరం చేపట్టాలని తెలిపారు. ఫీవర్ సర్వేలు, ఔషధాల సరఫరా, రోగనిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. గతంలో డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ వంటి జ్వరాలు వచ్చిన ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి వారం ‘ఫ్రైడే డ్రైడే’ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండాలని, మహిళా సంఘాల సభ్యులకు రక్త పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వనమహోత్సవంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని, ఇప్పటికే నాటిన మొక్కల పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ రత్నకళ్యాణి, జడ్పీ సీఈఓ గోవింద్, ఇంచార్జి డిఆర్డిఓ శ్రీనివాస్, డిఎంహెచ్ఓ రాజేందర్, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పీహెచ్సీలో పోషకాహార పంపిణీ..

భువనగిరి : భువనగిరి రోటరీ క్లబ్ మాతా శిశు సంరక్షణ పోషకాహార కార్యక్రమాన్ని స్థానిక అర్బన్ కాలనీ సెంటర్లో పిఎస్ పిహెచ్సి సెంటర్లో నిర్వహించారు. భువనగిరి రోటరీ క్లబ్ అధ్యక్షుడు పలుగుల ఆగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ విషయంలో గర్భిణీ స్త్రీలకు పోషకాహార కిట్స్ అందిస్తున్నందుకు రోటరీ క్లబ్ వారిని అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలను ఎటువంటి సౌకర్యాలు లేనటువంటి గ్రామీణ గిరిజన తాండ ప్రాంతాలలో నివసించే గర్భిణీలకు ఇలాంటి వస్తువులు కల్పిస్తే ఎక్కువగా సార్ధకత అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. రోటరీ సభ్యులు కు సేవా భవంతో పాటు విషయ పరిజ్ఞానం మెండుగా ఉన్నదని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి హార్దిక సహకారాన్ని అందజేసిన క్లబ్ మెంబర్స్ పి రమేష్ బాబు, చేన్న సాయి కుమార్, లకు క్లబ్ అధ్యక్షులు నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు




## బిఎల్ఓలతో అవగాహన సదస్సు.... పాల్గొన్న తాసిల్దార్ శ్రీకాంత్...



బిఎల్‌ఓల కు తగు సూచనలు ఇస్తున్న తాసిల్దార్ శ్రీకాంత్,

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి జూలై 10 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలోని రైతు వేదికలో బిఎల్ఓ ల శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న తాసిల్దారు శ్రీకాంత్, మాట్లాడుతూ బిఎల్ఓలు గ్రామాల్లో ప్రతి విషయంలో అవగాహన కలిగి ఉండాలని ఓటరు నమోదులో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా ప్రయత్నం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతులు నిర్వహించిన శిక్షణ అధికారి విజయ్ కుమార్ బిఎల్వోలు తదితర సిబ్బంది పాల్గొన్నారు



పాల్గొన్న బిఎల్ఓ లు

# వ్యాస పౌర్ణమి మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్





## గురు పౌర్ణమి సందర్భంగా బాసరలో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రామారావు పటేల్,

నిర్మల్ జిల్లా బాసర జూలై 10 అమృత్ తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర అమ్మవారి సన్నిధిలో నేటితో గురు పౌర్ణమి ఉత్సవాలు ముగిశాయి.వేకువ జమున వ్యాసమహర్షి, సరస్వతి, మహాకాళి, మహాలక్ష్మి అమ్మవార్లకు ఆలయ వైదిక బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామున వ్యాసేశ్వర స్వామికి విశేష ద్రవ్యములచే మహా అభిషేకం, అలంకరణ, రుద్ర స్వాహాకారము, బలి ప్రధానము పూర్ణాహుతితో ఉత్సవాలు ముగిశాయి. గురు పౌర్ణమి ఉత్సవాల ముగింపు రోజు సందర్భంగా గురువారం బాసర లోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వ్యాసమహర్షికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు పట్టు వస్త్రాలను సమర్పించారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే కు ఆలయ అధికారులు వైదిక బృందం ఘనస్వాగతం పలికారు. స్థానిక నాయకులు, ఆలయ అధికారులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వైదిక బృందం చేత ప్రత్యేక కుంకుమార్చన పూజలను నిర్వహించారు.



మన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి గౌరవనీయురాలు సీతక్క జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముధోల్ మాజీ శాసనసభ్యులు శ్రీ జి. విఠల్ రెడ్డి



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గా నూతనంగా ఎన్నికైన రామచంద్రరావు శాలువా, పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపిన మోహనరావు పటేల్

# రీజనల్ కోఆర్డినేటర్ అవినీతి అక్రమాలపై విచారణ జరపాలి..

సూర్యాపేట.అమృత్ తెలంగాణ:ఉమ్మడి నల్గొండ జిల్లా మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల రీజనల్ కోఆర్డినేటర్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో బీసీ సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీజనల్ కోఆర్డినేటర్ గెస్ట్ లెక్చరర్స్ ని ఆమెకు ఇష్టం వచ్చినట్లు తీసేయడంతో పాటు వాళ్ల కు సంబంధించిన వాళ్లను రిక్రూమెంట్ చేసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా దేవరకొండ మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర పాఠశాలలో అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్నటువంటి గేస్ట్ కోచ్, ఇంగ్లీష్. మ్యాథ్స్ లెక్చరర్ ప్రిన్సిపాల్ లపై విచారణ జరపాలి అని అన్నారు.సూర్యపేట లో ఉన్న మద్దిరాల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ ఇంటి వద్ద స్కూల్ సానిటరీ సిబ్బందితో పనిచేయించుకోవడం.డిగ్రీ కాలేజీలో లేని ఎకనామిక్స్ సబ్జెక్ట్ ని ప్రవేశపెట్టి తనకు కావలసిన గెస్ట్ లెక్చరర్ నియమించుకొని అతనితో తనకు కావలసిన పనులన్నీ చేయించుకోవడం జరుగుతుంది అని అన్నారు. అతని పేరుపై స్కూలు చెక్కులు రాయించడం ఆ డబ్బులు డ్రా చేసుకొని రావడం వంటి చర్యలు చేపడుతున్న ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.రెగ్యులర్ లెక్చరర్ ఉన్న సోషలజి సబ్జెక్ట్



ని తీసేయడం వల్ల విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని అన్నారు.ఇలాంటి పనులన్నీ చేసిన ప్రిన్సిపాల్ ని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.వీటన్నిటికీ సహకరిస్తున్న రీజినల్ కోఆర్డినేటర్ పై విచారణ జరిపి చట్టపరమైన చర్య తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు తగుళ్ళ జనార్ధన్, రాజేష్,మహేష్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.


# సియంతో చర్చించే స్థాయి కేటీఆర్ కు లేదు

## ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్

అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ ముఖ్యమంత్రి తో చర్చించే స్థాయి కేటీఆర్ కు లేదని అదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ అన్నారు. ముఖ్యమంత్రితో చర్చిస్తామంటూ మూడు రోజుల క్రితం కేటీఆర్ కొంతమంది అనుచరులతో హైదరాబాదులోని ప్రెస్ క్లబ్ లో హంగామా చేయడం విడ్డురంగా ఉందన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ బీఆర్ఎస్ నాయకులు వాస్తవ విరుద్ధమైన ప్రగాల్బాలు పలుకుతున్నారని. వారి పదేళ్ల పాలనలో రైతు వ్యతిరేక విధానాలను అవలభించడం వల్లనే గత ఎన్నికల్లో ఓడిపోయారని వారి పాలన కాలంలోనే రైతులకు బేడిలు వేసిన విషయం మర్చిపోయారా. అని ఎద్దేవ చేశారు వరి వేస్తే ఊరి అని స్వయంగా కేసీఆర్ ప్రకటించిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు రెండు లక్షల లోపు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ దేనని బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేయని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలోనే చేసి చూపిచ్చిందన్నారు



# హిట్టొచ్చినా ఛాన్సుల్లేవ్.. హీరోయిన్‌ని టార్గెట్ చేసారా?



పార్వతి తిరువోతు వరుసగా హిట్ సినిమాల్లో నటిస్తోంది. అయినా అవకాశాలు రావడం లేదు. దీనికి కారణమేమిటి? పరిశ్రమలో మేల్ డామినేషన్ ని ప్రశ్నించే నటీమణులకు అవకాశాలు దాదాపు లేనట్టే. ఎదురు దాడికి దిగడం, నిలదీయడం వంటివి సమస్యలను సృష్టిస్తాయి. సృజనాత్మక పరిశ్రమలో చాలా లౌక్యం అవసరం. అలాంటి వారికి మాత్రమే మనుగడ ఉంటుంది. కానీ అందుకు భిన్నంగా రచ్చ చేసే నటీమణులను ఇండస్ట్రీ టార్గెట్ చేస్తుంది. అలాంటి ఒక సమస్యను మలయాళ పరిశ్రమలో పార్వతి తిరువోతు ఎదుర్కొన్నారా? అంటే.. అవుననే తన నుంచి సమాధానం. పార్వతి తిరువోతు వరుసగా హిట్ సినిమాల్లో నటిస్తోంది. అయినా అవకాశాలు రావడం లేదు. దీనికి కారణమేమిటి? అని ప్రశ్నిస్తే... ఎంపికల విషయంలో సెలక్టివ్ గా ఉండటం ఒక కారణమైతే, కొందరు హీరోలతో తాను నటించనని చెప్పడం మరో కారణమని కూడా పార్వతి స్వయంగా తెలిపారు. అలాగే మలయాళ చిత్ర పరిశ్రమలో తాను ఎదుర్కొన్న ఇతర సవాళ్ల గురించి బహిరంగంగా చర్చించారు. విజయాలు అందుకున్నా.. పరిమితంగానే అవకాశాలొస్తున్నాయి. కొందరు నటులతో నేను నటించలేదు. దానివల్ల వాళ్లు అవకాశాలివ్వరు.. అని పార్వతి అన్నారు. తాను కూడా వారితో పనిచేయడానికి ఆసక్తి చూపడం లేదు. తన కంటూ కొన్ని నిబంధనలు ఉన్నాయని అంగీకరించింది. కొందరిని కాదనుకునే కొనసాగాలనే తన నిర్ణయంలో స్థిరంగా ఉన్నానని తెలిపారు. కొన్ని ఎదురు దెబ్బలు, అవకాశాల్లేకపోవడం కూడా స్వావలంబన వైపు ఆలోచించేలా చేసాయని పార్వతి అన్నారు.కుల్ అవకాశాలు కోల్పోవడం గురించి తాను ఇంతకుముందు కూడా మాట్లాడానని చెప్పిన పార్వతి.. అది ఇప్పటికీ ఒక కీలకమైన సమస్యగానే ఉందని అన్నారు. పరిశ్రమలో ఒకరిని సైలెంట్ చేయడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో ఒకటి వారికి పని లేకుండా చేయడం అని తాను నమ్ముతోంది. అవకాశాలు లేకుండా ఎవరైనా నటీనటులు స్కిల్‌ని పెంచుకోలేరని పార్వతి అన్నారు. తమిళం, తెలుగు, హిందీ చిత్రాలలో నటించినా.. మలయాళంలో తనకు లభించిన అవకాశాలు తాను ఊహించిన దానికంటే చాలా తక్కువగా ఉన్నాయని పార్వతి వివరించింది. నేను కొందరితో నటించలేదు. వారు సహజంగానే అవకాశాలివ్వరు. కేవలం హీరోలే కాదు సాంకేతిక నిపుణులు కూడా అవకాశాలు రాకుండా చేస్తారని పార్వతి అన్నారు.

# ప్రముఖ నటుడిని పెళ్లాడిన టాలీవుడ్ హీరోయిన్

ఇప్పుడు ఈ బ్యూటీ ప్రముఖ బాలీవుడ్ నటుడిని పెళ్లాడింది. అతడితో కొన్నేళ్లుగా డేటింగ్‌లో ఉన్న ప్రియా ఎట్టకేలకు పెళ్లితో సెటిలైంది. ప్రియా ఇంతకీ ఎవరిని పెళ్లాడింది? అంటే...! టాలీవుడ్ ట్యాలెంటెడ్ హీరో అడివి శేష్ సరసన నటించింది ప్రియా బెనర్జీ. సందీప్ కిషన్, నారా రోహిత్ లాంటి యువహీరోల చిత్రాల్లోను నటించింది. ఇప్పుడు ఈ బ్యూటీ ప్రముఖ బాలీవుడ్ నటుడిని పెళ్లాడింది. అతడితో కొన్నేళ్లుగా డేటింగ్‌లో ఉన్న ప్రియా ఎట్టకేలకు పెళ్లితో సెటిలైంది. ప్రియా ఇంతకీ ఎవరిని పెళ్లాడింది? అంటే...! జన్నే తు యా జానే నా, ధోబీ ఘాట్, బాఘి 2, దమ్ మారో దమ్ వంటి చిత్రాలలో తన పాత్రలతో యువతరంలో భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న ప్రతీక్ బబ్బర్ బాలీవుడ్‌లో అత్యంత పాపులర్ నటులలో ఒకరు. అతడు ప్రియా బెనర్జీతో చాలా కాలంగా డేటింగ్‌లో ఉన్నాడు. ప్రేమికులరోజున (14 ఫిబ్రవరి 2025న) నటి ప్రియా బెనర్జీని వివాహం చేసుకున్నాడు. ఈ జంట తమ వివాహాన్ని ధృవీకరిస్తూ కొన్ని పెళ్లి ఫోటోలను షేర్ చేయగా అవి వైరల్ గా మారుతున్నాయి. దివంగత నటి స్మితా పాటిల్ ఇంటి వెలుపల మీడియాను ఈ జంట పలకరించారు. ప్రతీక్ ఇంట్లోనే వివాహ వేడుక జరిగింది. ఇటీవల నవ వధువు ప్రియా బెనర్జీ తన ఇన్‌స్టాలో పెళ్లికి సంబంధించిన కొన్ని గ్లింప్స్‌ను షేర్ చేసారు. ఈ పెళ్లిలో ప్రతీక్ బబ్బర్ పెళ్లి మండపానికి వచ్చి ఆచారాల కోసం తన పక్కన కూర్చోవడం చూసి ప్రియా భావోద్వేగానికి గురైన క్షణానికి సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. వివాహానంతరం నవవధూవరులు పార్టీ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ప్రతీక్ - ప్రియా పెళ్లిలో ఎంపిక చేసిన అతిథులు.. సన్నిహితులు, కుటుంబ సభ్యుల నుండి శుభాకాంక్షలను అందుకున్నారు. వేదికపై పాటల కార్యక్రమం ఆకట్టుకుంది. రకుల్ ప్రతీక్ బబ్బర్ పాపులర్ సినీకుటుంబం నుంచి వచ్చిన నటవారసుడు. రాజ్ బబ్బర్ - దివంగత నటి స్మితా పాటిల్ దంపతుల కుమారుడు. అతడి తల్లి ప్రసవ సమస్యల కారణంగా మరణించడం ఒక విషాదం. తన తల్లితో సమయం గడపకపోయినా ప్రతీక్ ఎల్లప్పుడూ ఆమెపై ఎంతో ప్రేమాభిమానాలను చాటుకుంటూనే ఉన్నాడు.



పెళ్లిలోను తన తల్లిని సంస్మరిస్తూ నివాళులర్పించాడు. ఈ పెళ్లిలో, తరుణ్ తహిలియాని రూపొందించిన కస్టమ్ వివాహ దుస్తులలో నవవధూవరులు కనిపించారు. ఎంత వస్తే హిట్? టాలీవుడ్ లో ప్రియా జోరు: టాలీవుడ్ లో పలు చిత్రాల్లో తనదైన అందం, నటనతో ఆకట్టుకుంది ప్రియా బెనర్జీ. సందీప్ కిషన్ చిత్రంలో నటించింది. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ గ్లామరస్ పాత్రలో ఆకట్టుకుంటుంది. ప్రియా బెనర్జీ 2013లో చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైంది. అడివి శేష్ నటించి స్వయంగా దర్శకత్వం వహించిన చిత్రమిది. కృష్ణ విజయ్, నారా రోహిత్ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రంలోను నటించింది. ప్రియా అందచందాలు, గ్లామర్ డోస్ యూత్‌కి నచ్చినా, ఆ తర్వాత రేర్ గా ఛాన్సులొచ్చాయి. పలు తమిళ హిందీ చిత్రాల్లోను ప్రియా నటించింది. ప్రియా సోషల్ మీడియాలలోను స్పీడ్ గా ఉంది.

# తండేల్ కు మరో వారం కలిసొచ్చిందిగా!


ఇదిలా ఉంటే ఇప్పుడు బ్లాక్ బస్టర్ తండేల్ సినిమాకు మరో అంశం బాగా కలిసొస్తుంది యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య ఇప్పుడు తండేల్ సినిమా సక్సెస్ తో ఫుల్ జోష్ మీదున్నాడు. చైతన్య హీరోగా నటించిన తండేల్ సినిమా ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. శ్రీకాకుళం జిల్లా మత్స్యలేశ్వరం గ్రామానికి చెందిన కొందరి మత్స్యకారుల జీవితంలో జరిగిన కొన్ని యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా భారీ వసూళ్లు రాబడుతుంది. రూ.100 కోట్ల మార్క్ దిశగా పరుగులెడుతున్న తండేల్ సినిమాకు పోటీ ఏమీ లేకపోవడంతో బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా మంచి రన్ తో కొనసాగుతుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు బ్లాక్ బస్టర్ తండేల్ సినిమాకు మరో అంశం బాగా కలిసొస్తుంది. వాలెంటైన్స్ డే సందర్భంగా నిన్న తెలుగులో రెండు సినిమాలు రిలీజ్ అయ్యాయి. అవి బ్రహ్మ ఆనందం మరియు విశ్వక్ సేన్ లైలా సినిమాలు. అయితే ఈ రెండు సినిమాలకూ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ రాలేదు. బ్రహ్మ ఆనందం యావరేజ్ అంటుంటే,



లైలాను మాత్రం డిజాస్టర్ గా తేల్చేశారు. దీంతో ఈ అంశం తండేల్ కు కలిసిరానుంది. బాలీవుడ్ నుంచి ఛావా రిలీజైనప్పటికీ ఆ ఎఫెక్ట్ టాలీవుడ్ లో పెద్దగా ఉండదు. ఎలాగూ తెలుగు ఆడియన్స్ సపరేట్ గా ఉంటారు కాబట్టి బాలేని సినిమాలైన బ్రహ్మ ఆనందం, లైలా సినిమాలకు వెళ్లడం కంటే అవసరమైతే మరోసారైనా తండేల్ సినిమాకే వెళ్తారు. మొత్తానికి ఈ రెండు సినిమాలకు మంచి టాక్ రాకపోవడంతో క్రమంగా తండేల్ కు టికెట్ సేల్స్ పెరుగుతున్నాయి.




# బాలీవుడ్ రొమాంటిక్ మూవీలో శ్రీలీల



ఆ సినిమాకు సంబంధించిన ప్రకటన త్వరలోనే వచ్చే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. టాలీవుడ్‌లో పెళ్లి సందడి సినిమాతో మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ శ్రీలీల. ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో ముందు వరుసలో ఉంది అనడంలో సందేహం లేదు. టాలీవుడ్‌లో యంగ్ స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా సినిమాలు చేస్తున్న శ్రీలీల ఇటీవలే తమిళ్‌లో శివ కార్తికేయన్ హీరోగా రూపొందుతున్న పరాశక్తి సినిమాలో హీరోయిన్‌గా ఎంపిక అయ్యింది. కోలీవుడ్‌లో మొదటి సారి నటించబోతున్న ఈ అమ్మడు త్వరలోనే హిందీలోనూ ఈ అమ్మడు ఒక సినిమాను చేయబోతుంది. ఆ సినిమాకు సంబంధించిన ప్రకటన త్వరలోనే వచ్చే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. కంటే ముందు నాగీ మరో చిత్రమా? బాలీవుడ్‌లో రొమాంటిక్ మ్యూజికల్ ఆషికి ఫ్రాంచైజీకి మంచి క్రేజ్ ఉంది. ఇప్పటి వరకు వచ్చిన రెండు పార్ట్‌లు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇటీవల ఆషికి 3 సినిమాను ప్రకటించారు. కార్తీక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు దర్శకత్వంలో ఆషికి 3 సినిమా రూపొందబోతుంది. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ పూర్తి అయ్యి షూటింగ్ ప్రారంభం అయిందనే వార్తలు వస్తున్నాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com